# డ్రగ్స్ వ్యతిరేకతపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ టి.నరసింహులు**



**వేంపల్లె,జూన్25.అక్షర టైమ్స్:-** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ. టి. నరసింహులు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సే నో టు డ్రగ్స్ నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణ మార్గాలు, యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ టి.నరసింహులు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల ప్రలోభాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు, రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములై సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సీఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ఓబుల్ రెడ్డి, డా. సుధాకర్, డా. నాగలక్ష్మి దేవి, డా. మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# రూ.2 కోట్ల విలువైన 108 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం తిరుపతి**




**తిరుపతి,జూన్25.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లా బొందలవాడ గ్రామ శివార్లలో ప్రత్యేక దాడి.ముగ్గురు అంతర్జిల్లా స్మగ్లర్లు అరెస్ట్.ఎర్రచందనం తరలింపునకు వినియోగించిన కారు స్వాధీనం.ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించిన స్మగ్లింగ్ నెట్వర్క్ వెలుగులోకి.ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రివార్డులు ప్రకటించిన టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శేషాచలం రిజర్వ్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఐపీఎస్ అదనపు ఎస్పీ జె.కులశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం నిర్వహించబడుతున్నాయి.ఎర్రచందనం కేసుల్లో నిందితులుగా ఉండి పరారీలో తిరుగుతున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్లను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలో, 24 వ తేదీ సాయంత్రం టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు అటవీ శాఖ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారంతో అనంతపురం జిల్లా నార్పల మండలం బొందలవాడ గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ ఆపరేషన్లో అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నందకుమార్ 32, నల్లాని జయరామయ్య, బొట్టు రాఘవేంద్రలను అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో భాగంగా, పై నిందితులు ఒక ముఠాగా ఏర్పడి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను అక్రమంగా నరికించి, వాటిని దుంగలుగా తయారు చేయించి, అధిక ధరలకు ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రధాన స్మగ్లర్లకు విక్రయించేందుకు ప్రణాళిక రచించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో నార్పల మండలం పరిధిలోని బొందలవాడ నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రహదారి సమీపంలో జయరామయ్యకు చెందిన పొలంలోని రేకుల షెడ్ పక్కన ఎర్రచందనం దుంగలను డంప్ చేసి దాచిపెట్టినట్లు గుర్తించారు.టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన దాడిలో మొత్తం 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అక్రమ రవాణాకు వినియోగించిన ఒక కారును కూడా సీజ్ చేసింది. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు మరియు వాహనం కలిపి సుమారు రూ.2 కోట్ల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఈ కేసులో భాగమైన ఇతర ప్రధాన సూత్రధారులు, అంతర్రాష్ట్ర స్మగ్లర్లను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది. ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన కొనుగోలుదారులు మరియు స్మగ్లింగ్ నెట్వర్క్తో సంబంధించిన వ్యక్తులపై కూడా విచారణ చేపట్టబడుతోంది. ఈ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించి భారీ మొత్తంలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ సిబ్బందిని టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ నరికివేత, నిల్వ, రవాణా మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలపై భవిష్యత్తులో కూడా మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు నిర్దాక్షిణ్యంగా అమలు చేయబడతాయని అధికారులు స్పష్టం చేశారు.

# మొహరం వేడుకల్లో పాల్గొన్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి





**బద్వేల్,జూన్25.అక్షర టైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలం, ఇటుకులపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన మొహరం వేడుకల్లో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొహరం పండుగ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ముస్లిం సోదరులు సూర్యనారాయణ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పీర్ల దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని మతాలు శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంలో ఇటువంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలంతా మత సామరస్యంతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, 18,70,000 విలువ గల దొంగ సొత్తు స్వాదీనం



**ఓబుళవారిపల్లి,జూన్25.అక్షర టైమ్స్:-** తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి కేసు వివరములు ఓబులవారిపల్లి పీస్ సీర్.నెంబర్ 78/2026 యూ/ఎస్ 305(ఖ) బిఎన్ఎస్ మరియు 79/2026 ఖ/ం 305(ఖ) బిఎన్ఎస్ తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలంలోని వై.కోట పంచాయతిలోని యద్దలవారిపల్లి గ్రామం నందు గల పిర్యాది యన్నారు అనంతమ్మ, భర్త లేట్ ప్రసాద్ తన అన్న యద్దల ఈశ్వరయ్య పాత ఇంటిలో బీరువా నందు పెట్టి కువైట్ కు పోయి తిరిగి వచ్చి 19.6.26 వ తేదీన చూసుకోగా బీరువా లో గల సుమారు 10 తులాలు రెండు బంగారు చైనులను, రెండు బంగారు హారములను మరియు మాటీలు, చెంప సరాలు, కమ్మలు, 2 బంగారు ఉంగరాలు వాటి విలువ రూ.11,00,000/- లు మరియు అదే గ్రామంలో పిర్యాది యద్దల మౌనిక బెడ్ రూమ్ కబోర్డ్ లో పెట్టి న బంగారు నల్ల పూసల దండను, నాలుగు బంగారు గాజులు మరియు లాంగ్ చైన్, వాటి బరువు సుమారు 9 తులాలు వాటి విలువ 9,90,000/- ను ఈ నెల 5 వ తేదీ నుండి 10 వ తేదీ మధ్యలో ఎవరో దొంగిలించారు. సదరు రెండు కేసులలో 19 తులాలు బంగారం, వాటి విలువ రూ.20,90,000/- లను దొంగిలించిన ముద్దాయిలలో 3 అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగిలించిన బంగారు వస్తువులు 17 తులాల బంగారం, దాని విలువ సుమారు రూ.18,70,000/-.స్వాధీనం చేసుకొనడమైనది. అందులో యన్నారు అనంతమ్మ యొక్క 10 తులాలు మరియు యద్దల మౌనిక యొక్క 7 తులాలు స్వాదీనమైనవి.తిరుపతి జిల్లా, ఓబులవారిపల్లి మండలంలోని వై.కోట పంచయతిలోని యద్దలవారిపల్లి నందు రెండు ఇళ్ళలో జరిగిన దొంగతనం ఘటనలో ఓబులవారిపల్లి పోలీసులు నిందుతులను పట్టుకోవడంలో విజయం సాధించారు.25వ తేదిన ఉదయం 10 గంటలకు రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు మరియు ఓబులవారిపల్లి ఎస్ఐ కె సుజాన్ కుమార్, సిబ్బంది నేతృత్వంలో తిరుపతి జిల్లా, ఓబులవారిపల్లి మండలం, వై.కోట పంచాయతీలోని ఎద్దులవారిపల్లె గ్రామము ఊరి బయట రైల్వేకోడూర్ నుండి వై.కోట, ఎద్దులవారిపల్లెకు పోవు మూడు రోడ్ల కూడలి వద్ద ఈ రెండు కేసులలోని ముదాయిలు ఎ2 టూ ఎ4 లను అరెస్ట్ చేశారు.కొండేటి జ్యోతి ప్రకాష్ పవన్, వయసు 19 సంలు , తండ్రి రఘురామయ్య, కులం బలిజ, ఎగువరెడ్డిపల్లె గ్రామం, పుల్లంపేట మండలం ఉమ్మక శివ మనోజ్ మనోజ్, వయస్సు 19 సంలు, తండ్రి శ్రీనివాసులు, కులం బలిజ, ఎద్దులవారిపల్లి గ్రామం వై.కోట, ఓబులవారిపల్లి మండలం నందలూరు కౌశిక్ కుమార్ రెడ్డి కౌశిక్, వయస్సు 20 సం"లు, తండ్రి ప్రసాద్, కులం: కాపు,.నెంబర్.2/15, దాదివారిపల్లె, రాఘవ రాజపురం, రైల్వే కోదూరు మండలం. అరెస్టు ముద్దాయిలు మొత్తం 03రు స్వాధీనం చేసిన సొత్తు సుమారు 170 గ్రాముల బంగారం, దాని విలువ సుమారు రూ.18,70,000/- పోలీసుల చర్యలు ఈ దొంగతనం పై జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఐపీస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో రేణిగుంట ఎస్డిపివో వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు చేయబడింది. ఈ బృందంలో సీఐ కోడూర్ రూరల్, పుల్లంపేట డి.శ్రీనివాసులు ఎస్ఐ ఓబులవారిపల్లి పీఎస్ కె.సుజన్ కుమార్ హెచ్సి జీ వెంకటేశ్వర్లు, పీసీ'ఎస్ వి. బ్రహ్మానంద రెడ్డి, బి.కార్తిక్ కుమార్, వి. వెంకటయ్య లు పాల్గొన్నారు.ముద్దాయిలలో ఇంకను ఎద్దుల అఖిల్ వర్ధన్ అఖిల్, తండ్రి ప్రసాద్, కులం:బలిజ, ఎద్దులవారిపల్లె గ్రామం హెచ్/వో వై.కోట, ఓబులవారిపల్లె మండలం అనునతనిని అరెస్ట్ చేయవలసి ఉన్నది. దీనిపై పోలీస్ ప్రత్యేక నిఘా ఉంచడమైనది. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి ఇటీవలి కాలంలో డబ్బు, నగదు ఉన్న ఇళ్ళను, తాళాలు వేసి ఉన్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు సమాచారాన్ని సేకరించి దాడులకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.అందువల్ల పెద్ద మొత్తంలో బంగారు, నగదు మరియు ఇతర విలువైన వస్తువులకు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి.ఎవరైనా అనుమానితులు గ్రామంలో కనపడిన వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలి.ప్రజలు గ్రామంలో ఇంటికి తాళాలు వేసి ఊరికి వెళ్ళు సమయంలో పోలీస్ వారికి తప్పక తెలియజేయాలి. ఉపయోగించుకోవాలి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112కు కాల్ చేయాలి.ఎస్పీ హెచ్చరిక ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వ్యక్తులపై తిరుపతి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపిఎస్ హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన రూరల్ సిఐడి శ్రీనివాసులు మరియు వారి పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం




**పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ**

**నంద్యాల,జూన్25.అక్షర టైమ్స్:-** రాష్ట్ర విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు.గురువారం నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్ ఆర్చ్ వద్ద నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిలో ఒక్కదానినైనా పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన రూ.6,450 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు పరోక్షంగా సహకరిస్తోందని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.యువగళం పాదయాత్రలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు.నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి, ఖాళీగా ఉన్న సుమారు 2.50 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల నియామకాలు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించలేకపోయిందన్నారు. ఇది యువతపై చేసిన ఘోర మోసమని తెలిపారు.విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను ఎండగడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు,కోశాధికారి సోమశేఖర్,రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎం.ధనరాజు, భాను ప్రసాద్ ,మావో,షాహీద్,వేణు,దినేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్యాధునిక వైద్య సేవలతో శ్రీహరి చిల్డ్రన్స్ కేర్ ఆసుపత్రి ప్రారంభం

**ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**









**ఆదోని,జూన్ 25. అక్షర టైమ్స్:-** ఆదోనిఎపట్టణంలోని శ్రీహరి చిల్డ్రన్స్ కేర్ ఆసుపత్రిని గురువారం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ హరి హరన్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ హరి హరన్ మాట్లాడుతూ నవజాత శిశువుల నుంచి అన్ని వయసుల చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు . డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి విషజ్వరాలతో పాటు ఫిట్స్, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఇతర చిన్నారుల ఆరోగ్య సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉంటుందని వివరించారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన సిబ్బందితో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చామని, అత్యవసర పరిస్థితుల్లో 24/7 సేవలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త బండి రాక చెత్త కుప్పలు ఎదురుచూపు

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రెటరీ**






**నందవరం, జూన్ 25. అక్షర టైమ్స్:-** నందవరం మండలంలో ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం పడకేసింది.ప్రధానంగా పలు డ్రైనేజీ కాలువలు ఆరు నెలలుగా చెత్తాచెదారం తొలగించకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముక్కులు మూసుకొని కాలయాపన చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ స్ఫూర్తితో అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కురువ చుండి ఈరన్న అంతక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నేత కాంట్రాక్టు బసవరాజు**



**ఆదోని,జూన్25.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం కురువచుండి ఈరన్న అనారోగ్యంతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నేత సీనియర్ నాయకులు కాంట్రాక్ట్ బసవరాజ్ కురువ చుండి ఈరన్న పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి వారి కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కాంట్రాక్ట్ బసవరాజు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో కురువ చుండి ఈరన్న అంతక్రియలకు 5000?ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నాడు. కురువ చండీ ఈరన్న కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, కాంట్రాక్ట్ బసవరాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కే అంజన్ రెడ్డి, బుడ్డప్ప, కే రామ్ రెడ్డి, చిన్న ఈరన్న ఆటో యూనియన్ యువతు తదితరులు పాల్గొన్నారు.

## ఇమాం ఖాసీం పీర్లను దర్శించుకున్న జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



**వేంపల్లె,జూన్25.అక్షర టైమ్స్:-** మండలంలోని చింతలమడుగు పల్లి గ్రామంలోని పీర్ల చావిడి వద్ద వెలసిన ఇమాం ఖాసీం పీర్లను జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇమాం ఖాసీం పీర్లను దర్శించుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ టి. నరసింహులు తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి (బుజ్జి), ఆదిత్యా రెడ్డి, జయశంకర్ రెడ్డి, సాయికృష్ణా రెడ్డి, రామాంజనేయులు, నాగిరెడ్డి, సురేష్, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



**వేంపల్లె,జూన్25.అక్షర టైమ్స్:-** ప్రజాస్వామ్య దేశంలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన జనసంఘ్ నాయకుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించారని అన్నారు. ఆ సమయంలో భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిందని, పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయబడ్డాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు పలువురు జైళ్లకు వెళ్లారని, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు విధించారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జూన్ 25న ఎమర్జెన్సీ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన వారందరికీ జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, విశ్వనాథ రెడ్డి, దశరథ్, కార్తీక్, నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు ఎరువుల నియంత్రణ చట్టానికి లోబడి వ్యవహరించాలి

**మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి**



**మహానంది,జూన్25.అక్షర టైమ్స్:-** మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు.. ఈ తనిఖీలో స్టాక్ రిజిస్టర్ లో నిల్వలకు భౌతిక నిల్వలకు తేడాలు ఉన్నందున శ్రీ మహానందీశ్వర ఏజెన్సీస్ ఎరువులు మరియు పురుగు మందుల దుకాణంలో 1,43, 800 రూపాయలు విలువజేసే 3.7 టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎరువుల డీలర్లు ఎరువులను బస్తా పైన ఉన్న ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. అనుమతులు ఉన్న ఎరువులు ను మాత్రమే అమ్మాలని ఎప్పటికప్పుడు ఫారం ఓ లను లైసెన్స్ లో ఇంక్లూడ్ చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. స్టాక్ రిజిస్టర్ లో నిల్వలకు, భౌతికంగా ఉన్న నిలువలకు, ఈపాస్ మిషన్ నిల్వలకు మరియు ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో ఉన్న నిల్వలకు అన్ని సమానంగా ఉండాలని సూచించారు.. డీలర్లు అందరూ ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే ఎరువులను అమ్మాలని తెలియజేశారు.. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా మరియు డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా మరియు డిఏపి ఎరువులను కొనుగోలు చేయవచ్చునని తెలియజేశారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



**నంద్యాల,జూన్25.అక్షర టైమ్స్:-** నంద్యాల నియోజకవర్గ పరిధిలోని జేక్ ఫంక్షన్ హాల్, రాజా రెడ్డి ఫంక్షన్ హాల్, మునగాల గ్రామంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ దేవనగర్ బాషా, నంద్యాల జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, మునగాల మాజీ సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, పులిమద్ది మాజీ సర్పంచ్, రవికుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న మందుల ముప్పు ఒకేసారి ఐదుకుపైగా మందులు వాడుతున్నారా? ఐతే జాగ్రత్త



మందులు రాసే ముందు పాత ప్రిస్క్రిప్షన్లను వైద్యులకు చూపించాలి. అవసరం లేని మందులను తగ్గించుకోవడమే ఉత్తమమని డాక్టర్ లు తెలుపుతున్నారు. ఇంకో విషయం ఏంటంటే ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా మందులు ధరలు కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని మందుల ధరలు పెరిగాయి. దీంతో పేషెంట్లకు ఆర్థిక భారం తప్పడం లేదు.. వయసు పైబడిన వారు రోగాల బారిన పడటం సహజం.. కానీ ఆ రోగాల నుంచి ఉపశమనం కోసం వాడే మందులే ఇప్పుడు వారి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో పాలీఫార్మసీ ఇబ్బంది పెడుతుంది.

# రాయలసీమ బానిసత్వం బ్రతుకులు ఇంకెన్నాళ్ళు

**భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి కుంచం విన్నపం**

**12 జిల్లాలతో కలిపి ప్రత్యేక రాయలసీమ ఏర్పాటు అయ్యేవరకు, తుదిశ్వాసవరకు పోరాటం**



**ప్రొద్దుటూరు,జూన్25.అక్షర టైమ్స్:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమపై కన్ను తెరవాలని తరతరాలుగా రాయలసీమకు పాలకులు అన్యాయం చేస్తున్నారని, ఈ కన్నీళ్ళు, ఈ బానిక బ్రతుకులు ఎన్నాళ్ళు అని రాయలసీమ రాష్ట్ర సమితివ్యవస్థాపక అధ్యక్షులు ఉద్యమనేత డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఎళ్ళుగా ఎదురు చూస్తున్న రాయలసీమ రైతుల కష్టాలు ఏ నాటికి నెరవేరుతాయో కాలమే చెప్పాలన్నారు. తరతరాలకు వెనుకబడిపోతున్న దుస్థితిని రాయలసీమ రైతులు ఇంకెంతకాలం భరించాలని ప్రశ్నించారు. పాలకులు మారినప్పుడల్లా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, కొత్త కొత్త ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయని, ఎక్కడాలేని అభిమానం, ప్రేమ, ఆప్యాయత రాయలసీమపై వలకబోస్తారని తెలిపారు. 1985లో దివంగత ముఖ్యమంత్రి యన్.టి.రామారావు రెండవసారి అధికారంలో వచ్చారని, 1986, 1987 సంవత్సరాలలో అప్పటి కాంగ్రెస్ నేతలు వై.యస్. రాజశేఖర్రెడ్డి, యం.వి. మైసూరారెడ్డి, బొజ్జారెడ్డి, బి. శేషశయనరెడ్డి, యం.వి. రమణారెడ్డి మొదలైన రాయలసీమ నాయకులతో పాటు నేను (డా. కుంచం వెంకటసుబ్బారెడ్డి) కూడా పాల్గొన్నానని గుర్తు చేశారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమించే రోజులలో, ఉద్యమాల తీవ్రత ఎక్కువగా వుందని భావించిన, ముఖ్యమంత్రిగా వున్న యన్టీ రామారావు గాలేరి-నగరి, హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులను ప్రకటించారు. తరువాత 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పడంతో రాయలసీమ రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ప్రాజెక్టులకోసం ఉద్యమాలు చేసిన వై.యస్.రాజశేఖర్రెడ్డి 2003లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా పాదయాత్ర చేశారని, 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అఖండ విజయం సాధించి అధికారంలోకి వచ్చి వై.యస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా కడప జిల్లాలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. అలాగే గాలేరు,నగరి, హంద్రీనావా సుజల స్రవంతి ప్రాజెక్టుల మొదటి దశకు శ్రీకారం చుట్టారన్నారు. తన 5 సంవత్సరాల పరిపాలన కాలంలో గండికోట ప్రాజెక్టును, 11 వేల క్యూసెక్కుల ప్రవాహం వున్న పోతిరెడ్డిపాడు రెడ్ రెగ్యులేటర్ను 44 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి పెంచి నిర్మించడం ద్వారా 2006 సంవత్సరంలో తెలుగుగంగ ద్వారా మొదటిసారిగా కడప జిల్లాకు నీరు విడుదలయ్యాని చెప్పారు. 2007 రాయలసీమ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీని స్థాపించి, అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రత్యేక రాయలసీమ సాధించుటకు అనేక పాదయాత్రలు, ధర్నాలు చేశారన్నారు. ప్రత్యేక రాయలసీమ అనగా 12 జిల్లాలతో ఏర్పాటు అయ్యేవరకు, తుదిశ్వాస వరకు పోరాడుతానని తెలిపారు. జలయజ్ఞంలో మరో ముఖ్యమైన ప్రాజెక్టు దుమ్ముగూడెం నాగార్జున టైల్ పాండ్. దుమ్ముగుడెం ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్లోనికి ఎత్తిపోతల పథకం క్రింద నీటిని పంపిస్తారు. 160టి.యం.సి.ల గోదావరి జలాలను నాగార్జునసాగర్లోనికి పంపడం ద్వారా ఆ నీటిని కృష్ణా డెల్టాకు విడుదల చేస్తారన్నారు. ఆ మేరకు ఆదా అయ్యే నీటిని శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమ ప్రాజెక్టులకు మళ్లిస్తారు. డా. వై.యస్. రాజశేఖర్రెడ్డి ఆకస్మిక మరణంతో ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయిందాన్నారు. 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయ్యారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అవుతుందని, పోలవరం కుడి కాలువ ద్వారా పట్టిసీమ ఎత్తిపోతల పథకం కింద 80 టి.యం.సి.ల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తామని, రాయలసీమను సస్యశ్యామలవుతుందని ఊదరగొట్టే ప్రసంగాలు చేశారన్నారు. రాయలసీమ రైతులు పెట్టుకొన్న ఆశలు అడియాశలు అయ్యాయని తన ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి2019లో వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపట్టారు. 45 వేల క్యూసెక్కుల ప్రవాహం వున్న నీటిని 80 వేల క్యూసెక్కుల ప్రవాహానికి పెంచి నిర్మించడం ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు వరద నీటిని అందించలేదన్నారు. 2024 శాసనసభ ఎన్నికల్లో మరలా అధికారంలోకి వచ్చిన నారాచంద్రబాబునాయుడు సంవత్సరం తర్వాత పట్టిసీమ పోయింది, మరలా ఒక కొత్త ప్రాజెక్టులో ముందుకు వచ్చారని తెలిపారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు సముద్రంలోకి వృథాగా పోయే సుమారు 200 టి.ఎం.సి.ల గోదావరి జలాలను పోలవరం బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్ళించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని పాలకులు మాట్లాడుతున్నారు. వినేవారు వుంటే చెప్పేవారు ఎక్కువ వుంటారు. అని ఏమి చెప్పినా రాయలసీమ వారు అంతేకదా అని భావిస్తే, రాయలసీమ రైతులను ఇన్ని రకాలుగా ప్రలోభాలు పెడుతూ వుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. గత 42 సంవత్సరాలుగా రాయలసీమ రైతులు సాగునీటిపరంగా నష్టపోతూనే వున్నారని, నాలుగు దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోయారన్నారు. ఈ సారైనా గోదావరి జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తరలిస్తారని రాయలసీమ రైతులు ఎంతగానే ఆశలు పెట్టుకొన్నారన్నారని తెలిపారు. 1500 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి అయ్యే సిద్ధేశ్వరం బ్రిడ్జి-కం-బ్యారేజ్ నిర్మించాలని గత 9 సంవత్సరాలనుండి రైతులు కోరుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరిపి యీ సంవత్సరమైనా సిద్ధేశ్వరం బ్రిడ్జి-కం-బ్యారేజ్ ను నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారన్నారు. సిద్ధేశ్వరం బ్రిడ్జి-కం-బ్యారేజ్ పూర్తి చేయడంవల్ల 60 టి.యం.సి.ల నీరు ఆదా అయ్యే అవకాశం వుందని, అదే విధంగా తెలంగాణలోని మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా వుంటుందని కుంచం వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మొహరం పండుగ విశిష్టత



మొహర్రం ఇస్లామిక్ హిజ్రీ క్యాలెండర్లో మొదటి నెల. ఇస్లాంలో పవిత్రమైనవిగా భావించే నాలుగు నెలల్లో ఒకటి. హిజ్రీ 61వ సం. మొహర్రం 10వరోజు ప్రవక్త మనవడు కర్బలా యుద్ధం లో వీరమరణం పొందారు. ఈ సంఘటన ఇస్లామీయ చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటనలలో ఒకటి. మొహర్రం నెలకు గౌరవం ఇవ్వడం, పాపాలకు దూరంగా ఉండడం, మంచి పనులు ఎక్కువగా చేయడం ఇస్లాంలో ప్రోత్సహించబడింది. మొహర్రం 10 వ దినాన్ని "అశురా"అంటారు. ఈ దినానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. మహమ్మద్ ప్రవక్త మదీనాకు వలస వచ్చినప్పుడు, యూదులు అశూరా రోజున ఉపవాసం ఉండడాన్ని గమనించారు. వారు ఇది అల్లాహ్ మూసా (అలైహిస్సలాం) మరియు ఆయన ప్రజలను ఫిరోన్ నుంచి రక్షించిన రోజు అని చెబుతారు. ప్రవక్త ఆ రోజు తాను ఉపవాసం ఉండి, ఇతరులను కూడా ఉపవాసం ఉండమని ప్రోత్సహించారు. హదీస్ ప్రకారం "అశురా ఉపవాసం" చిన్న పాపాలకు పరిహారంగా ఉంటుంది. ముస్లిం లు హుసైన్ (ర.అ) ను ప్రేమిస్తారు, ఆయన త్యాగాన్ని గౌరవిస్తారు,ఆయనపై జరిగినఅన్యాయాన్ని ఖండిస్తారు. ఈ విషయాల్లో షియా, సున్ని సముదాయాల దృక్పథాలు వేరుగా ఉన్నాయి. సున్నీ సముదాయం కర్బలా సంఘటనను విషాదకర చారిత్రక సంఘటనగా భావిస్తారు."అశురా" రోజు ఉపవాసాన్ని ఆచరిస్తారు. శరీరాన్ని గాయపరచు కోవడం, ఛాతీ కొట్టుకోవడం వంటి చర్యలను చేయరు. షియాలు మాత్రం "కర్బలా"ను తమ మతపరమైన గుర్తింపులో కేంద్ర స్థానంగా చూస్తారు. ప్రత్యేక శోక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో ఛాతీ కొట్టుకోవడం, శరీరాలు గాయపరచుకోవడం చేస్తారు. ఖురాన్ మొహర్రంను పవిత్ర నెలగా గుర్తిస్తుంది. ఖురాన్ కర్బలా గురించి ప్రస్తావించదు,ఎందుకంటే అది ఖురాన్ అవతరించిన తరువాత జరిగిన చారిత్రక సంఘటన. సహీహ్ హదీస్ "అశూరా" ఉపవాసాన్ని ప్రోత్సహిస్తుంది. శరీరాన్ని హింసించు కోవడం లేదా శరీరాలను గాయపరచుకుని శోకాన్ని ప్రకటించాడాన్ని ప్రోత్సహించదు. ప్రవక్త ఇలా చెప్పారు: చెంపలు కొట్టుకునేవాడు, బట్టలు చింపుకునేవాడు, జాహిలీయ్యా పద్ధతిలో విలపించేవాడు మనలోనివాడు కాదు. మొహర్రం యొక్క మూల ప్రాముఖ్యత ఖుర్ఆన్ మరియు హదీస్ లలో కనబడుతుంది.కానీ నేడు కొన్ని ప్రాంతాల్లో కనిపించే అనేక ఆచారాలు ఆ యా ప్రాంతాల చారిత్రక, సాంస్కృతిక లేదా వర్గపరమైన సంప్రదాయాల నుంచి వచ్చినవి మాత్రమే. మొహర్రం భారతదేశపు సాంస్కృతిక వైభవంలో భాగమయ్యింది. మొహర్రం పీర్ల పండుగగా నేటికీ అనేక గ్రామీణ పట్టణ నగరాల్లో హిందూసోదరుల సహకారంతో ఘనంగా నిర్వహించడం చూడవచ్చు. అయితే కొంత మంది విదేశీ సంసృతి ఒంటబట్టించుకున్న ముస్లింలు మాత్రం కొన్ని సాంస్కృతిక అంశాలను ఖురాన్ లో లేవని అభిశంసిస్తూ వుంటారు. మనిషి తో మనిషి కులమని మతమని దూరమౌతున్న నేపథ్యంలో పది మంది కలుసుకుని నిర్వహించుకునే ఏ సందర్భం అయినా గొప్పదే. ఏ పండగైనా ఆహ్వానించతగిందే. అది జెండా చెట్టుకు నిర్వహించే ఉరుసు, దస్తగిరి స్వామి గ్యార్మీ, పూరీల పండుగ ఏదైనా కానివ్వండి ఇలా బంధుమిత్రులను ఒకచోట చేర్చే ప్రతి సందర్భం గొప్పదే. అలా కాకా మతపరం కాదని ఖురాన్లో లేదని అడ్డు చేప్పడం సాంస్కృతిక నేరం అవుతుంది. ఏ మతమైన పరాయి దేశంలో అభివృద్ధి చెందింది అంటే ఆ దేశపు సంసృతి గొప్పదనమే అయివుంటుందనేది తిరుగు లేని సత్యం. ముస్లిం సమాజంలో చాలా మంది ఈ రోజు వరకు ఖురాన్, నమాజ్ కాన్సెప్ట్ తెలియని అమాయకులు ఉన్నారు, వారు ఈ దేశ జనాభాలో సంసృతిలో మమేకమై జీవనం సాగిస్తున్నారు. చాలామందిపై జమాయత్ ల ప్రభావం లేదు.జమాయత్ ల ప్రభావం ఎగువ మధ్యతరగతి చదువుకున్న వారిపై మాత్రమే అనేది నిష్టుర సత్యం. కచ్చితంగా గమనించాల్సిన మరో నిజం ఏమిటంటే జెండాచెట్టు, పీర్లు, ఫాతేహ లాంటివి ఇస్లాం లో నిషిద్ధం అని వాదించే వారు ఏమాత్రం ఖురాన్ పరిధిలో ఉండరు, నిష్ఠగా ఇస్లాం పాటించరు. ఇస్లాంలో నిశిద్ధమైన వడ్డీ వ్యాపారస్తులు జమాయత్ లలో ఉండటం గమనార్హం. హజ్ యాత్రల పేర స్మగ్లిశీగ్ నిర్వహించేవారు.ఎదుటి వారికి శ్రీరంగ నీతులు చెప్పే సాంస్కృతిక దాడిని మేధావి వర్గం ప్రోత్సాహించకూడదు. పీర్ల పండుగ "హిందూ-ముస్లిం' ల ఆధ్యాత్మిక మూలాలకు సంకేతం. ఎస్పీ.మహబూబ్ హుస్సేన్ కడప జిల్లా తెలుగు దేశం పార్టీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్

## ఇక నుంచి ఏటీఎం, యూపీఐ ద్వారా పీఎఫ్ నిధులు విత్ డ్రా..!

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తన కోట్లాది మంది చందాదారుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. మే నెలాఖరు నాటికి, పీఎఫ్ ఖాతాదారులు తమ నిధులను ఏటీఎం, యూపీఐ ద్వారా విత్డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. సుమారు 7.8 కోట్ల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ నిర్ణయం, పీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని మరియు కాగితపు పనిని పూర్తిగా తొలగించనుంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తన కోట్లాది మంది చందాదారుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. మే నెలాఖరు నాటికి, పీఎఫ్ ఖాతాదారులు తమ నిధులను ఏటీఎం యూపీఐ ద్వారా విత్డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. సుమారు 7.8 కోట్ల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ నిర్ణయం, పీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని మరియు కాగితపు పనిని పూర్తిగా తొలగించనుంది.

**ఏమిటీ జ్యూఖీూ 3.0 ప్రాజెక్ట్?**

ప్రావిడెంట్ ఫండ్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయడం, వేగవంతం చేయడం, పారదర్శకతను పెంచడం లక్ష్యంగా 'జ్యూఖీూ 3.0' ప్రాజెక్ట్ను ప్రభుత్వం చేపట్టింది. ఈ వ్యవస్థ 2026 మధ్య నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. దీనివల్ల క్లెయిమ్ల సెటిల్మెంట్ సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం పీఎఫ్ డబ్బు రావడానికి 10 నుండి 20 రోజులు పడుతోంది. కొత్త విధానంలో ఇది కేవలం 2 నుండి 5 రోజులకు తగ్గుతుంది. రూ. 5 లక్షల వరకు ఉన్న క్లెయిమ్లు ఎటువంటి మానవ ప్రమేయం లేకుండా ఆటోమేటిక్గా ప్రాసెస్ చేయడం జరుగుతుంది. ఇకపై ఆధార్ ధృవీకరించిన ఖాతాలకు పాస్బుక్ లేదా చెక్కుల ఫోటోలు అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు.

**నగదు ఉపసంహరణ ఎలా?**

కొత్త విధానం ప్రకారం, సభ్యులకు వారి పీఎఫ్ ఖాతాతో




అనుసంధానించిన ఒక ప్రత్యేక ఏటీఎం కార్డు జారీ చేయడం జరుగుతుంది.

1. ATM ఉపసంహరణ: ఈ కార్డు ద్వారా నేరుగా ఏటీఎం మెషీన్ల నుండి నగదు తీసుకోవచ్చు.

2. UPI బదిలీ: గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్ల ద్వారా పీఎఫ్ నిధులను నేరుగా బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు.

3. పరిమితి: ప్రాథమిక దశలో గరిష్టంగా రూ. 1 లక్ష వరకు విత్డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని అంచనా.

**ఉద్యోగం మారినప్పుడు ఆటోమేటిక్ బదిలీ**

చాలామంది ఉద్యోగం మారినప్పుడు పాత కంపెనీ నుండి కొత్త కంపెనీకి పీఎఫ్ బదిలీ చేసుకోవడానికి ఇబ్బందులు పడేవారు. జ్యూఖీూ 3.0 ద్వారా, ఉద్యోగి మారిన వెంటనే పీఎఫ్ బ్యాలెన్స్ ఆటోమేటిక్గా కొత్త యజమానికి బదిలీ అవుతుంది. దీనివల్ల పాత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

**అర్హతలు నిబంధనలు**

ఈ సదుపాయాన్ని పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి:

**సభ్యుని ఖూచీయాక్టివ్గా ఉండాలి.**

ఖాతాకు ఆధార్, పాన్ బ్యాంక్ ఖాతా అనుసంధానమై ఉండాలి.